## మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు



మైసిగండి మైసమ్మ దేవాలయం హుండీ లెక్కింపు చేపడుతున్న అధికారులు, సిబ్బంది

**కడ్తాల్,నవంబరు 21 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ ప్రణీత్ ఆలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ సిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలత ఆధ్వర్యంలో 54 రోజుల హుండీ లెక్కింపులో భాగం గా రూ.867285 (ఎనిమిది లక్షల అరవై రెండు వేల రెండు వందల ఎనభై ఐదు రూపాయల) ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు ఆర్‌పి భాస్కర్, వి. అరుణ్, ముఖ్య అర్చక: మాదారం యాదగిరి, సిబ్బంది ఎం. బొడియానాయక్, పి. క్రిష్ణ, చంద్రయ్య, జి.రాములు, దేవేందర్, రమాదేవి, శ్రీనివాసులు, ఎం. మహేష్, ఎ.పత్య నాయక్, కె. హర్షవర్ధన్, ఎస్. కృష్ణయ్య, బిబి చారి, డిస్ శ్రీను, ఆలయ సిబ్బంది,కెనరా బ్యాంకు సిబ్బంది, పోలీస్ సి బ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# షాద్‌నగర్‌లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

### -మత్తులో ఓటర్లు -బార్లు, వైన్స్‌లకు ఫుల్‌గిరాకి
### -ప్రధాన పార్టీల పై చర్యలు చేపట్టాలి



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 21 (ప్రభాతవార్త)**

శాసన సభ ఎన్నికల వేళ కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఎన్నికల నియమావలి విషయంలో అనేక సూచనలు చేస్తున్నా కొంతమంది ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇష్టానుసారంగా ఓటర్లను ప్రలోభ పెడుతున్నారనే విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి.స్థానికంగా ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలు షాద్‌నగర్ కొత్తూరు. నందిగామ,కేశంపేట్,కొందుర్గ చౌదరిగూడెం మండలాల్లో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ప్రత్యర్థి పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. షాద్‌నగర్ ,కొత్తూరు ప్రాంతాల్లోని బార్లు, వైన్స్‌షాపుల్లో ఉదయం నుంచే భారీగా మధ్యం కోసం ఎగుబడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రాజకీయ పార్టీల ప్రచారంలో పాల్గొంటున్న ఆయా గ్రామాల ప్రజలకు భారీగా మద్యం సరపరా చేస్తున్నారని బిఎస్‌పి పార్టీతో పాటు కొంతమంది స్వాతంత్ర అభ్యర్థులు కూడా విమర్శలు చేస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులపై ఎన్నికల కమీషన్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఎన్నికల ర్యాలీలు ఉరేగింపులకు సంబందించిని వివరాలు సేకరిస్తే అనేక అశక్తికర సంఘటనలు బయటపడుతాయని వారు పేర్కొంటున్నారు. ఇష్టానుసారంగా డబ్బులు ఖర్చు చేస్తున్నారని ఈ పార్టీల ప్రచారాలు ర్యాలీలు ఊరేగింపులపై ఎన్నికల అధికారుల నిఘా ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.ఎన్నికల్లో భారీగా డబ్బులు వ్యయంతో ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని మును ముందు ఈ తంతాంగము మరింత విచ్చలవిడిగా జరిగే ప్రమాదముందని ప్రత్యర్థి పార్టీలకు చేందిన కొంతమంది షోషల్ మీడియాల్లో పేర్కోంటున్నారు.షాద్‌నగర్ నియోజకవర్గంలో పనిచేస్తున్నా ఎన్నికల అధికారులు మండలాలు పట్టణాలు మున్సిపాల్టీల్లో పనిచేస్తున్నా ఆర్టీవోలు, ఎమ్మార్వోలు ఇతర కింది స్థాయి సిబ్బందితోపాటు, స్థానికంగా షాద్‌నగర్ పోలీసు ఉన్నతాధికారులు కూడా పార్టీల అభ్యర్థులు ఎన్నికల ర్యాలీలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని పలువురు రా ష్ట్ర జిల్లా స్థాయి ఎన్నికల అధికారులతతోపాటు పోలీసు అధికారుల నుంచి కూడా అదేశాలు వచ్చాయని, అయినప్పటికి కొంతమంది అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో కొంతమంది అభ్యర్థులు ఎన్నికల నియమాలు పాటించకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మునుముందు మరిన్ని చర్యలు చేపడుతారా వేచి చూడవల్సిందే. ఈ విషయంలో ఎన్నికల అధికారుల మాత్రం తాము ఎప్పటికప్పుడు ఎలాంటి పిర్యాధులు వచ్చిన చర్యలు చేపడుతున్నామని తెలుపుతున్నారు. పిర్యాదు వస్తే వెంటనే స్పందించకపోతే ఎన్నికల జిల్లా స్తాయి అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి భారతి హోలీకేరి వివరించారు.

## జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాటుకు చర్యలు

-జిల్లా పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్ మిట్టల్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ సమీక్ష



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమిన్‌మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్‌ల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 21, ప్రభాతవార్త**

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాటుకు చర్యలు తీసుకునేందుకు మేడ్చల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమిన్‌మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ సమీక్షించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో వారు ఎంసిఎంసి, సి-విజిల్, 1950, గ్రీవెన్స్ సెల్ పనితీరును పరిశీలించి జిల్లా పరిశీలకులు సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసేలా అవసరమైన చర్యలను ముందుస్తుగానే చేడుతున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎన్నికల ప్రశాంతంగ, స్వేఛ్ఛాయుతంగ నిర్వహించటానికి జరిగేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసి అందుకు అనుగుణంగ తమ విధులు నిర్వహిస్తున్నామని వాటి వివరాలను వారికి తెలియజేశారు. ఆ తరువాత ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్‌మిట్టల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌లో మీడియా సర్టిఫికెషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) కేంద్రాన్ని వారు పరిశీలించారు. అదే విధంగ కంట్రోల్‌రూమ్‌ను కూడ వారు పరిశీలించారు. 1950 టోల్‌ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కారం తీరును వారు గమనించారు. చెక్‌పోస్టుల వద్ద ఎస్‌ఎస్‌టి బృందాల పనితీరును, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును, కంట్రోల్‌రూమ్‌లో జిపిఆర్‌ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. దీంతో పాటు సి-విజిల్, గ్రీవెన్స్ సెల్, టోల్‌ఫ్రీనెంబర్లకు వచ్చిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలను వారు అధికారులను, సిబ్బందిని వారి పని తీరును అడిగి తెలుసుకుని వారు సంతృప్తిని వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

-ఎన్నికల అధికారి,కలెక్టర్ నారాయణ రెడ్డి



**వికారాబాద్ నవంబరు21,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.జిల్లా కలెక్టర్ శిక్షణ కేంద్రాలను సందర్శించిన సందర్భంగా పిఓలు,ఏపిఓ పోలింగ్ ప్రక్రియపై పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఎన్నికల కమిషన్ నియామావళిని అనుసరించి విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ లెట్స్‌ను క్షుణ్ణంగా చదవి పోలింగ్ విధానాన్ని ఎలాంటి తప్పులు జరగకుండా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ పోలింగ్ ప్రక్రియను చేపట్టాలన్నారు.అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. రిపోలింగ్‌కు ఆస్కారం లేకుండా కంగారు పడకుండా జాగ్రత్తగా విధులను చేపట్టాలని ఆయన సూచించారు.మాక్ పోలింగ్‌ను నిర్వహించిన తదనంతరం అన్ని క్లియర్ చేసి పోలింగ్‌ను చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ముందుగా జడ్పిహెచ్‌ఎస్‌లో జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.జిల్లా కలెక్టర్లతో పాటు పరిగి ఎన్నికల రిటర్నింగ్ అధికారి,విజయ కుమారి,మ్యాన్ పవర్ నోడల్ అధికారి దీపా రెడ్డి,డిహెచ్‌ఎస్‌ఓ చక్రపాణీ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్ రావు,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి



ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. నియోజకవర్గం సీతరాంపేట్, నోముల, మంచాల, చిత్తాపూర్, తాళ్లపల్లిగూడ, తిప్పాయిగూడ, పిసి తండ, ఆరుట్ల తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్‌ఎస్ పార్టీ అబద్ధాలకు కేరాఫ్ అని అభివృద్ధి చేసింది ఎమిలేదని విమర్శించారు.బిఆర్‌ఎస్‌కు అవకాశం ఇచ్చి పెద్ద తప్పు చేశామని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. బిఆర్‌ఎస్ చేసిన వాగ్ధానాలన్ని నెరవేర్చకుండ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో బెల్టు షాపుల అభివృద్ధి తప్ప ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి చేసిందేమిలుదన్నారు.బిఆర్‌ఎస్ పార్టీకి కాంగ్రెస్ గెలుపుతో బుద్ధి చెపుతామన్నారు. కాంగ్రెస్ అధికాంలోకి రాగానే ఇచ్చిన హామీలన్ని పక్కాగా అమలు చేసి తీరుతామన్నారు.కాంగ్రెస్ ప్రకటించిన మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం,ప్రతి నెల రూ. 2500లు ఆర్థిక సహాయం, రైతులకు రైతు బీమా రూ.15వేలు, రైతు కూళీలకు రూ.12వేలు ఆర్థిక సహాయం, వరి పంటకు క్వింటాకు రూ.500లు బోనస్ ఇవ్వనున్నట్లు చెప్పారు. అదేవిదంగా ఇండ్లు లేని పేదలకు సోంత స్థలం ఉంటే రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, యువవికాసం క్రింద విద్యార్థులకు రూ.5లక్షలు విద్యా భరోస కార్డు, ప్రతి మండలంలో ఇంటర్‌నేష్నల్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల, చేయూత కింద రూ.4వేల పెన్షన్, ఆరోగ్యశ్రీ భీమా క్రింద రూ.10లక్షలు వరకు వైద్యం ఇలా అన్ని పథకాలను ప్రజలకు వివరించాంరు.గ్రామల్లో ప్రచారంలో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.ప్రచారంలో నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పార్టీ శ్రేణులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

# సీతాఫలంలో.. ఔషధాలెన్నో.





### -చిరు వ్యాపారులకు ఉపాధి
### -అంతరిస్తున్న అడవులు,గుట్టలతో ఉపాధి కోల్పోతున్న గిరజనులు

**నందిగామ నవంబరు21,ప్రభాతవార్త :**

చలికాలంలో విరివిగా లభించే మధుర పలాల్లో సీతా ఫలం ఒకటి,ఇవి రుచికే కాదు ఆరోగ్యపరంగా ఔషద ఫలంగా పని చేస్తాయని న్యూట్రీషియన్,నిపుణులు చెబుతున్నారు.వీటిని తింటే మలబద్ధకం,రక్తహీనత తదితర సమస్యల నుంచి విముక్తి లభిస్తుందని పేర్కొంటున్నారు.సహజ సిద్ధమైన సీతాఫలాలు ఇప్పుడు మార్కెటులో రియల్‌ఎస్టేట్ పుణ్యమాని అరుదైనా పలాలుగా మారాయి.ఉమ్మడి నందిగామ,కొత్తూరు మండలాలో రియల్ ఎస్టేట్ వ్యాపారంతో భూములు అంతరించడంతో సీతాఫలా చెట్లు మటుమాయమై సామాన్యులకు సీతాఫలాలు అందని ద్రాక్షగా మారాయి.

**చిన్న పిల్లల నుండి మొదలుకొని :**

చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు అందరూ ఇష్టపడే సీతాఫలాలు ఈ ఏడాది మార్కెట్‌లో చాలా తక్కువ విక్రయాలు జరుగుతున్నాయి.వ్యవసాయ పంట పొల్లాలో,అడవులు,గుట్టలు నుంచి కాసే సీతాఫలాలు వినాయక చవిత పండుగ వరకు మార్కెట్‌లోకి అమ్మకాలకు వచ్చేవి,కాని గతం కంటే ఈ ఎడాది వాటి కాత తగ్గింది.ఫలితంగా క్రమంగా సీతా ఫలాలు అంతరించిపోతున్నాయి.అందుకే సీతాఫలాలు అంతంత మాత్రం కనిపిస్తున్నాయని విక్రయదారులు తెలుపుతున్నారు.

**గుట్టలన్నీ తిరిగినా :**

అడవుల్లో ,కొండకోనల్లో,గుట్టలో తిరిగినా కాయలు లభించడం లేదని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సీతాఫలాన్ని కస్టర్డ్ ఆఫీల్, షుగర్ ఆపిల్ స్వీటు ఆఫీల్,పరిఫా అనేక రకాల పేర్లతో పిలుస్తుంటారు.పండిన సీతాఫలంలోని గుజ్జును పాలతో మిశ్రమం చేసి మిల్క్‌షేకులు,ఐస్‌క్రీములు,పుడ్డింగ్స్ మొదలైన వాటిని తయారు చేస్తున్నారు.తెలంగాణలోని కొన్ని గ్రామాలలో సగం సీతాఫలాన్ని నిపులో కాల్చి తింటారు.ఆయుర్వేద వైద్యులు సీతాఫలాన్ని రకరకాల వైద్యాలకు ఉపయోగిస్తున్నారు.

**సీతా ఫలంతో ఉపయోగాలు :**

- జ్వరంగా ఉండి నాలుక పిడసకట్టి ఒకటే దాహంగా ఉన్నప్పుడు సీతా ఫలం గుజ్జు పాలు కలిపిన మిశ్రమాన్ని ఇస్తే దాహబాధ తగ్గిపోతుంది.
- బలహీనంగా ఉన్న పిల్లలకు సీతాఫలం గుజ్జును తేనేతో కలిపి ఇచ్చిన వాళ్లకది అధికశక్తి చేకూరడానికి ఉపకరిస్తుంది.
- తలలో చుండ్రు ఉన్నవారు ఎండిన సీతాఫలం గుజ్జులను మెత్తగా పొడి కొట్టి ప్రతి రోజు పొడిని షాంపులాగా ఉపయోగించుకుంటూ తలస్నానం చేస్తుంటే త్వరలోనే ఆ చుండ్రు హారించి పోతుంది.
- సీతాఫలం గింజలు స్త్రీలలో రుతుస్రావాన్ని కలిగిస్తాయి.కాబట్టి గర్భిణులు ఈ పండును తినకూడదంటారు.
- సీతాఫలం ఆకుల రసం తీసి పుండుపై రాస్తే పుండ్లు తగ్గుతాయి. గజ్జి, తామర మొదలైన చర్మ వ్యాధులు కూడా తగ్గుతాయి.
- సీతాఫలం ఆకు పసరు రాయడం వలన పళ్ల చిగుర్లకు వచ్చే వ్యాధి తగ్గుతుంది.పిప్పి పన్ను (పుపళ్లు)తగ్గుతుంది.
- సీతాఫలపు గింజలు పొడిచేస్తే పట్టు,ఉన్ని బట్టలకు పురుగు పట్టదు.
- సీతాఫలపు గింజలు పొడిని కొబ్బరినూనెలో కలిపి తలకు రాస్తే పేలు నశిస్తాయి.
- బలం కలగజేస్తుంది.మాసం దాతువును పెంచుతుంది.రక్తస్రావాన్ని అరికడుతుంది.మూత్రశయ రోగాలను తగ్గించి మూత్రాన్ని జారీ చేస్తుంది. మూత్రంలో మంటను తగ్గిస్తుంది.వీరేచకారిగా పనిచేస్తుంది.ఇన్న రకాల ఔషద గుణాలున్న సీతాఫలం భుజిస్తే ఆరోగ్యం సంపూర్ణం శుభప్రథం అందరికి శ్రేయస్కరమే అవుతుంది

## ఆశీర్వదించండి... మరింత అభివృద్ధి చేస్తా : మంత్రి సబితారెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 21 (ప్రభాతవార్త) :** ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి.. నియోజకవర్గంను అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మంత్రి, మహేశ్వరం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండల పరిదీలోని డబిట్‌గూడ,మన్సాన్‌పల్లి, కొత్తతండా, ఉప్పుగడ్డ, కావలోన్‌భాయ్‌తండా, మైలార్‌భాయ్‌తండా, గంగారంతండా, గంగారం,సిరిగిరిపురం, హర్షగూడలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి ఓటర్లను కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీఎం కేసిఆర్ గిరిజనుల సంక్షేమం, తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. బిజేపి, కాంగ్రెస్‌లు గిరిజన వ్యతిరేకులు, ఆ పార్టీలకు ఓట్లు వేసి వృధా చేసుకోవద్దన్నారు. కాంగ్రెస్, బిజేపిల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఆమె అన్నారు. తెలంగాణలో రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమన్నారు. గిరిజనుల అభివృద్ధే ముఖ్యమంత్రి కేసిఆర్ ధ్యేయం అన్నారు. గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. అర్హులకు రూ. 5లక్షల భీమా,93లక్షల కుటుంబాలకు పైగా లబ్ధి, తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, ఆసరా పించన్ రూ.5016, దివ్యాంగులకు రూ.6వేలు పెంపు చేస్తామన్నారు.రైతుబంధు ఎకరాకు ఏటా రూ.16వేలు, మహిళలకు ప్రతి నెలా భృతి, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు.కేంద్రంలో బీజేపి ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెంచకుండా,ఫలితాలు రాగానే పెంచుతున్నారన్నారు. మహిళలకు ప్రతినెల సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా రూ.3వేలు అందిస్తామని,రైతుబీమా లాగా 93లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కలిగిస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని తెలిపారు. తండాలలో రోడ్లు, నీరు, కనీస సౌకర్యాలతో పాటు పంచాయతీ భవనాలు నిర్మించామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి ఆశీర్వదించండి... ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిచైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎంపిపి సునిత అంద్యానాయక్, పార్టీ అధ్యక్షులు రాజునాయక్, ఎస్సి,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహా,పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్,వైష్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య,బీసి సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు వట్టెల మల్లేష్ యాదవ్,నియోజకవర్గం ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య,కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ,సర్పంచ్‌లు కంది అరుణ రమేష్,సాలీ వీరా నాయక్,రాజు నాయక్,ఉప సర్పంచ్ నర్సింహా యాదవ్, ఎంపిటిసిలు స్వప్న రవీందర్,విజయ్ కుమార్,ఎస్సి,ఎస్టీ బిసి సెల్ అధ్యక్షుడు జంగయ్య, గోపాల్ నాయక్,రాఘవేందర్ గౌడ్,మండల రైతు బంధు సమితి నాయకులు రాఘవేందర్ రెడ్డి,జిల్లా కబడ్డి చైర్మన్ మద్ధి కరుణాకర్ రెడ్డి,సీతారం ,ఈశ్వర్ నాయక్ నాయకులు మంత్రి రాజేశ్,బండారు లింగం,ఏకుల రాములు,బుగ్గని ఇస్తారి,దార జంగయ్య, కర్ణాకర్,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**శామీర్‌పేట, నవంబరు 21, ప్రభాతవార్త**

శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి వరిధాన్యంను కొనుగోలు చేస్తున్నారు. శామీర్‌పేట, అలియాబాద్, కేశవరం, లక్ష్మాపూర్, ఉద్దెమర్రి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి వరిధాన్యంను కొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయదారుల సేవా సహకార సంఘం శామీర్‌పేట ఆధ్వర్యంలో వానాకాలంకు సంబంధించి వరిపంట వరి ధాన్యంను కొనుగోలు కోసం కేంద్రాలను ఏర్పాటు చేశారు. వరి ధాన్యంను ఎ గ్రేడ్ రకంకు క్వింటాలుకు 2,203రూపాయలు, కామన్ రకం క్వింటాలుకు 2,183రూపాయలు చొప్పున రైతులకు మద్దతు ధర చెల్లించటం జరుగుతుంది. వరిధాన్యంను రైతులు పంట పొలాల నుంచి వాహనాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి విక్రయించుకుంటున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైతులు ఖాళీ సంచులు తీసుకవెళ్లి వరిధాన్యంను తీసుకవచ్చి కేంద్రంలో విక్రయించుకోవటం జరుగుతుంది. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల రైతులు వరిదాన్యంను వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు విచ్చేసి విక్రయించుకునేలా శామీర్‌పేట సొసైటీ వారు ఏర్పాట్లు చేయటం జరిగింది. వరిధాన్యంకు సంబంధించి కొనుగోలు చేసిన వాటికి ప్రభుత్వం రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమచేయటం జరుగుతుందని అన్నారు.



అలియాబాద్‌లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు కొనసాగుతున్న దృశ్యం

## ఝాన్సీలక్ష్మీబాయి జయంతి..కార్మికులకు సన్మానం



ఘట్‌కేసర్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎబివిపి నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఎబివిపి నాయకులు సన్మానించారు. బ్రిటిషర్లను ఎదురించి పోరాడిన స్వాతంత్ర సమరయోధురాలు ఝాన్సీలక్ష్మీబాయి జయంతిని ఎబివిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళా పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. సమాజంలో పరిశుభ్రత కోసం నిరంతర కృషి చేస్తూ చెత్తను తొలగిస్తున్న మహిళా కార్మికుల సేవలు ప్రశంసనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యసమితి సభ్యులు శ్యామ్‌కిరణ్, ఘట్‌కేసర్ నగర కార్యదర్శి భాను, ఉపాధ్యక్షులు శివ, చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు : కలెక్టర్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్, అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 21, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ పోలింగ్ నిర్వాహణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 ఎన్నికలను పురస్కరించుకుని హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్రస్థాయి ఉన్నతాదికారులతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ల, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంను నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ఎన్నికల కమిషన్ సూచనలు తప్పకుండ పాటిస్తున్నామని ఆయనకు వివరించారు. జిల్లాలో పోలింగ్ నిర్వాహణ కోసం అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో సువిధ యాప్ ద్వారా వచ్చిన వాటిని పూర్తి చేశామని, పెండింగ్‌లో లేకుండ చూస్తున్నామని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగ ముందస్తు ప్రణాళికలతో పకడ్భందీగ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీతో పాటు ప్రతి ఓటరుకు సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఈవిఎంల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చె ఫిర్యాదులను సైతం ఎప్పటికపుడు పరిష్కరించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంసిసి నోడల్ అధికారి కృష్ణారెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వంశీమోహన్, జిల్లా ఎన్నికల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు అత్యాధునిక యంత్రాలు అందించి ప్రోత్సహించాలి

### -ఎదులాబాద్‌లో రజకుల సమ్మేళనం

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** రజకవృత్తిలో ఉన్న పేదలను ఆదుకొని ఆత్యాధునిక యంత్ర సామాగ్రిని అందించాలని రజక సంఘం అధ్యక్షులు అబ్బోల్ల నాగేశ్ కోరారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని డిఎస్‌ఆర్ గార్డెన్స్‌లో మంగళవారం ఘట్‌కేసర్ మండల రజకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని రజకులు పెద్ద సంఖ్యలో వచ్చి సమావేశంలో పాల్గొన్నారు. బట్టలు ఉతకడం, ఇస్త్రీ చేయడం, ఇతర వృత్తి పనుల నిర్వహణలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం రజకుల సంక్షేమానికి కృషి చేస్తుందని, ఆత్యాధునిక యంత్రాలు అందించడానికి ప్రణాళిక సిద్ధం చేసిందని, ఇస్త్రీ చేయడానికి ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. ఈసమావేశంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు రమేశ్, ప్రధానకార్యదర్శి కొండల్‌రెడ్డి, మాజీ వైఎస్ ఎంపిపి క్రిష్ణమూర్తి, మాజీ సర్పంచ్ శంకర్, సొసైటీ డైరెక్టర్ ధర్మారెడ్డి, వెంకటేశ్, వార్డుసభ్యులు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు శంకర్, రజక సంఘం అధ్యక్షులు అబ్బోల్ల నాగేశ్, ఉపాధ్యక్షులు సింగారం సుక్కయ్య, బండిరాల జంగయ్య, సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి గోరకంటి భరత్‌కుమార్, సంయుక్త కార్యదర్శి వెంకటేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు నడిమింటి సాయిలు, పరశురాం, సంయుక్త కోశాధికారి గోరకంటి క్రిష్ణ, సురేశ్, వెంకటేశ్, శ్రీరాములు, నాయకులు మురళీ, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:**

మారుతున్న సాంకేతిక టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యతను పెంపొందిచుకోవాలని ఏయూ సీఎస్ఈ డీన్ డాక్టర్ జి.విష్ణుమూర్తి అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో డెటా స్ట్రక్చర్స్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. కంప్యూటర్‌సైన్స్, ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అబ్దుల్ బారీ ద్వారా డెటా స్ట్రక్చర్‌పై ఒక్క రోజు అవగాహన సదస్సును నిర్వహించారు. కృత్రిమ మేధస్సు, డేటా రంగాల్లో డేటా స్ట్రక్చర్ల పాత్ర, సైన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధునిక టెక్నాలజీలపై ఆయన వివరించారు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో డేటా స్ట్రక్చర్ పాత్ర పోషిస్తుందని, అప్లికేషన్లను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. వర్క్‌షాప్ సమన్వయకర్త డాక్టర్ బివివి శివప్రసాద్, సీఎస్ఈ విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.



ఏయూలో జరిగిన వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులతో డీన్ విష్ణుమూర్తి, కోఆర్డినేటర్ శివప్రసాద్

# సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పలు కాలనీలు



కొర్రెముల పంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్‌లో మట్టి రోడ్లపైన ప్రవహిస్తున్న మురుగునీరు.



కొర్రెముల పంచాయతీ పరిధిలోని బాలాజీనగర్, వీజీ కాలనీల్లో సీసీ రోడ్డుకు నోచుకోని మట్టిరోడ్డు దర్శనమిస్తున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త:** నగర శివారు గ్రామాల్లో శరవేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌళిక వసతులు కల్పించడంలో పంచాయతీలు వెనుకబడుతున్నాయి. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు వంటి సదుపాయాలు కల్పించడంలో గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా వెనుకబడుతున్నాయి. మరోవైపు పంచాయతీ పాలకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడంతో సమస్యలు తాండవిస్తున్నాయి. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలోని పలు కాలనీల్లో కనీసా వసతులు కరువైనాయి. కొర్రెముల పంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్, వీజీ కాలనీతో పాటు పలు కాలనీలో రోడ్లు అస్తవస్త్యంగా ఉన్నాయి. రోడ్లతో పాటు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు చేరి బురదమయంగా మారాయి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోగా పంచాయతీకి వచ్చే ఆదాయాన్ని సైతం రాష్ట్ర ప్రభుత్వమే అంటిపెట్టుకోవడంతో గత నాలుగేండ్లుగా పంచాయతీలు దివాలా తీశాయి. దీంతో గ్రామాల్లో అభివృద్ధి అనేది కుంటుపడింది. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కొత్తగా ఏర్పడిన కాలనీల్లో వర్షం పడిందంటే చాలు లోతట్టు ప్రాంతాల్లోకి వర్షం నీరు వచ్చి చేరుతుంది. దీంతో దీగువన ఉన్న ఇండ్లలోకి వర్షపు నీరు చేరుతోంది. పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి బాబానగర్ నుండి కొర్రెముల పంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్, వీజీ కాలనీల గుండా డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేయాల్సి ఉండగా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో సమస్య వర్షకాలంలో తీవ్రంగా ఉంటుంది. ఈ విషయమై ఇటు పంచాయతీ, అటు మున్సిపాల్టి నాయకులు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న సమస్య పరిష్కరానికి నోచుకోలేదు. డ్రైనేజీ వ్యవస్థ ఇలా ఉండగా, మరో వైపు పలు కాలనీలో సీసీ రోడ్లు లేవు. సీసీ రోడ్లు ఏర్పాటు చేయకపోవ డంతో పలు కాలనీల రోడ్లు దుమ్మురేపుతున్నాయి. వర్షకాలంలో ఎటు చూసిన రోడ్డు బురదమయంతో పాటు గుంతలు ఏర్పడి వాహనదారులకు నరకం చూపి స్తుంది. ఎండా కాలంలో అవే రోడ్లు దుమ్ముతో కనిపిస్తాయి. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా కాలనీలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. అంతంత మాత్రంగా ఉన్న రోడ్ల వెంబడి వీధి లైట్లు లేకపోవడంతో రాత్రి వేళ చిమ్మచీకటితో వాహనదా రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కాలనీల సమస్యలు పరిష్కరిం చాలని పలు గ్రామ సభల్లో కాలనీవాసులు వినతి పత్రాలు అందజేసిన పంచాయ తీ పాలకవర్గం స్పందన కరువైందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతి నిధులను రాష్ట్ర ప్రభుత్వమే అంటిపెట్టుకుని ఉండటంతో అభివృద్ధి కుంటుపడిందని ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశా రు. తమ పంచాయతీలో సిబ్బందికి సక్రమంగా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. గత ప్రభుత్వహాయంలో ఏన్నడూ ఈ పరిస్థితి లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఏన్నడూ లేని విధంగా తామే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకునే బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందనడంలో సందేహం లేదు.

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియ

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబర్ 21(ప్రభాతవార్త) :** ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పూర్తిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. రాష్ట్ర శాసనసభ 2023 ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సిఈఓ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ...ఎన్నికల నిర్వహణతో ముడిపడిన వివిధ అంశాలకు సంబంధించిన నివేధికలను అందించడంలో తాత్సారం చేయకుండా సకాలంలో పంపించాలని హితవు పలికారు. ఎనబై ఏళ్ల పైబడిన వృద్దులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు వారివారి ఇళ్ల వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన ఏర్పాట్ల గురించి ఆయా జిల్లాల ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు రిటర్నింగ్ అధికారులు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లు, పోలింగ్, కౌటింగ్ కోసం చేపట్టిన కసరత్తులు గురించి ఆరా తీశారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వందశాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం.

బయట సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు.నూతన ఓటర్లకు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్ కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, వాటి వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపంణి చేయాలని, ప్రతిరోజు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణిపై నివేధిక అందించాలని, నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణిపై రివ్యూ నిర్వహించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేసి,వారికి అవసరమైన శిక్షణ అందిందా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిదిలోని ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పక్కగా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని హితవు పలికారు. ఎన్నికల ప్రచారానికి సంబందించిన సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు పరిశీలిస్తు, నిర్ణీత గడువులో అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే స్పందిస్తూ, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ భారతి హోలికేరి మాట్లాడుతూ.... జిల్లాలో ఓటర్ స్లిప్పులను పంపిణి చేస్తున్నామన్నారు. ఈ నెల 20 తేది నుండి హోమ్ ఓటింగ్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రీవెన్స్ చైర్మన్,జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్‌కుమార్, సంబందిత నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీల సంక్షేమలు అమలు : వజ్రేష్ యాదవ్

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో అభ్యర్థి రోడ్‌షో నిర్వహించారు. కొండాపూర్, బాలాజీనగర్, ఎదులాబాద్ చౌరస్తా, అంబేద్కర్‌నగర్, ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ రోడ్‌షోలు జరిపారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నక్క ప్రభాకర్‌గౌడ్‌లతో కలిసి ఆయన పలుచోట్ల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఘట్‌కేసర్ గురుకుల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని, రైల్వేవంతెన బాధితులకు భూసేకరణచట్టం-2013 ప్రకారం మూడు రెట్ల నష్ట పరిహారం ఇప్పిస్తామని అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ నియంత, కుటుంబ పాలన చేసి వేలకోట్ల కుంభకోణాలు చేశారని, స్థానికేతరుడైన మంత్రి మల్లారెడ్డి తన విద్యా, వైద్య సంస్థలను అభివృద్ధి చేసుకున్నాడే గానీ నియోకవర్గ ప్రజలకు ఏమి చేయలేదన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా తనకు ఈసారి అవకాశం ఇస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని, 30 తేదీన జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, మాజీ కార్యదర్శి కట్టా జనార్ధన్‌రెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కార్పోరేట్ అజయ్‌యాదవ్, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్, కుతాడి రవీందర్, కడుపొల్ల మల్లేశ్, కాంగ్రెస్ బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్కూరి మచ్చే ంధర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సగ్గు అనిత శ్రీనివాస్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ చల్లా శోభారాణి, వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, మీసాల సుధాకర్‌రావు, ఖాజారహిముద్దిన్, మొల్గురం రాంమోహన్, బొక్క జ ంగారెడ్డి, విబి.వెంకట్‌నారాయణ, మామిండ్ల చిత్తారియాదవ్, నియో జకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు నానవత్ సురేశ్‌నాయక్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కట్కూరి నర్సింగ్‌రావు, కందకట్ల మాధవరెడ్డి, కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, బొక్క సత్తిరెడ్డి, జియపల్లి బద్రి, బర్ల రాధాకృష్ణ, మన్నె సత్తిరెడ్డి, కార్తీక్‌యాదవ్, ఎంఅబ్దుల్‌ఖయ్యూమ్, ఎండి.సిరాజుద్దిన్, సార శ్రీనివాస్‌గౌడ్, వేముల గోవర్ధన్‌గౌడ్, శశిధరణ్, రాజారత్నం, గోపాల్ గౌడ్, కడుపొల్ల సుధాకర్, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, రాజు, సురేశ్, మధు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్

### రోడ్‌షోలో టీడీపీ, టీజేఎస్ నాయకులు

కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ నిర్వహించిన రోడ్‌షోలో టీడీపీ, టీజేఎస్‌పార్టీల నాయకులు పాల్గొన్నారు. టీడీపీ, టీజేఎస్‌లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నారు. ఈమేరకు వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా టీజేఎస్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మారం లక్ష్మారెడ్డిలు ర్యాలీలో పాల్గొనగా టీడీపీ నుంచి మేడ్చల్ ఇంచార్జ్ సుంకరి వెంకటేశ్, మండల టీడీపీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, మున్సిపల్ నాయకులు టి.మహేశ్, సూర్యనారాయణరావు, మహేశ్‌గౌడ్, పోశెట్టి, సుబాష్‌లు పాల్గొన్నారు. టీడీపీ, టీజేఎస్ జెండా లను ప్రదర్శిస్తూ రోడ్‌షోలో కాంగ్రెస్‌కు మద్దతుగా పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబర్ 21(ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు సమీక్ష జరిపారు. ఎన్నికల ఏర్పాట్ల పర్యవేక్షణకై రాష్ట్ర పరిశీలకులు బాలక్రిష్ణ, ఐఆర్ఎస్, రాష్ట్ర పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా, ఐపిఎస్‌లు మంగళవారం రంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంకు చేరుకోగా,జిల్లా ఎన్నికల అధికారి భారతి హోలికేరి, రాచకొండ పోలీస్ కమిషనర్ డి.సి. చౌహన్,జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్‌తో కలిసి వారికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. స్టేట్ అబ్జర్వర్‌లు ముందుగా రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయములో ఏర్పాటు చేచిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమును సందర్శించారు. మీడియా సెంటర్‌లో రికార్డింగ్,ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న పిర్యాదులు, వాటిని పరిష్కరిరిస్తున్న తీరును గమనించారు. చెక్‌పోస్ట్‌ల వద్ద ఎస్.ఎస్.టి బృందాల పనితీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జిపిఆర్ఎస్ విదానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం వీడిమో కాన్ఫరెన్స్ హాల్‌కు చేరుకుని,జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హోలికేరి, రాచకొండ పోలీస్ కమిషనర్ డిసి చౌహన్‌తో పాటు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు ప్రియరంజన్ శ్రీవాస్తవ, వినోద్‌కుమార్ అహిర్వ్యార్, శంకర్ గుప్తా, జనార్ధన్,పోలీస్ పరిశీలకులు ఉత్పల్ కుమార్ నస్కర్, అజిత్‌సింగ్ యాదవ్‌లతో భేటి అయ్యి వారిని పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హోలికేరి రాష్ట్ర పరిశీలకులకు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అదికారులు, ఇన్ కం టాక్స్ శాఖ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను చంపడానికి భారీ స్కెచ్

### - సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనునాయక్
### - టిప్పర్‌తో నా కారుకు యాక్సిడెంట్ చేసి చంపాలని చూశారంటూ ఆరోపణలు

**షాద్‌నగర్, నవంబర్ 21, (ప్రభాతవార్త) :** 50 కోట్ల విలువ చేసే భూమిని కాజేయడానికి తనను అడ్డు తొలగించుకోవాలనే పన్నాగం పన్ని నా హత్యకు భారీ స్కెచ్ వేశారని సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనునాయక్ మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని దేవిగ్రాండ్ హోటల్‌లోని మీటింగ్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... భూ దందాలో భాగంగా విలువైన భూమిని స్వాధీనం చేసుకోవాలనే దురుద్దేశ్యంతో తనను హతమార్చలని జడ్చర్ల రూరల్ సీఐ జములప్ప, శంషాబాద్‌కు చెందిన మహేందర్,, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహేందర్, భాస్కర్ తదితర వ్యక్తులు భారీ స్కెచ్ వేశారని ఆరోపించారు. ఈనెల 17వ తేదిన సాయంత్రం 7 గంటల ప్రాంతంలో హైదరాబాద్ నుంచి బాలానగర్ వెళ్తుండగా షాద్‌నగర్ పట్టణ శివారులోని చిల్కమర్రి బస్ స్టాఫ్ వద్ద తన ఫార్చ్యూనర్ వాహనాన్ని టిప్పర్ ద్వారా ఢీకొట్టి చంపించే ప్రయత్నం చేశారని ఆయన మిడియాకు వివరించారు. ఆ యాక్సిడెంట్ నుంచి ప్రాణాలతో బయట పడితే కొంత మంది కత్తులు, రాడ్లతో తనను చంపడానికి వెంబడించారని వారి నుంచి తప్పించుకొని అటుగా వస్తున్న ఓ కారులో లిఫ్ట్ తీసుకొని పారిపోయి స్థానిక షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు. నా హత్యకు డ్రైవర్ సేవియా అలియాస్ శ్రీను సహితం సహకరించారని ఆయన ఆరోపించారు. ఆ సమయంలో తాను డ్రైవర్‌కు షాద్‌నగర్ పట్టణంలోపలి నుంచి వెళ్లాలని చెపితే వద్దు బైపాస్ పై నుంచి వెల్దామని బలవంతంగా తనను తీసుకెళ్లాడని, అదే సమయంలో ఫోన్లో మాట్లాడుతూ చేపలు వచ్చాయని వండలంటూ నిందితులకు అర్థమయ్యే కోడ్ బాషలో క్లూ ఇచ్చాడని ఆయన ఆరోపించారు. వారు ఎంచుకున్న ఎరియా రాగానే డ్రైవర్ కారు దిగి పారిపోయాడని అప్పుడే టిప్పర్ వచ్చి ఢీకొట్టిందని, ఆ యాక్సిడెంట్‌లో తన వాహనం పూర్తిగా ధ్వంసమైందని, తాను మాత్రం ప్రాణాలతో బయటపడ్డానని ఆయన ఈసందర్భంగా మీడియాకు వివరించారు. తన హత్యకు 2 కోట్ల రూపాయల సుపారి మాట్లాడుకున్నారని ఆయన ఆరోపించారు. సీఐ జములప్ప పై గతంలోనే రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని అతని వల్ల తనకు ప్రాణహాని ఉందన్నారు. సీఐపై చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ ఎస్పీకి, జాతీయ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన మీడియాకు వివరించారు. అదేవిధంగా ఈ వ్యవహారంలో షాద్‌నగర్‌కు చెందిన మరింత మంది ఉన్నారని, వారిపైపూర్తి నిజనిర్ధరణ చేసుకున్న తరువాత మీడియాకు వివరిస్తానని ఆయన తెలిపారు. తనను ఎలాగైనా కాపాడాలంటూ మీడియా ముఖంగా ఆయన వేడుకున్నారు. బాలానగర్ హిల్ పార్క్ హోటల్ (సర్వే నెంబర్ 69లో గల 8000 గజాలు) స్థల విషయంలో తన అడ్డు తొలగించుకోవడానికే సీఐ ఎన్నో కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సంఘటనపై ఇతర ప్రాంత ఏసీపీతో విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. తనపై రౌడీ షీట్ ఉన్నందున తనను అరాచక శక్తిగా చిత్రీకరించి ఈ ముసుగులో పోలీసులు ఇతర నాయకులు తనపై కుట్ర చేస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. అదే విధంగా హత్యకు సంబంధించిన పలు పత్రాలు, పోటోలు మీడియా ముందు ప్రదర్శించి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సేవాలాల్ సేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో హత్య వివరాలు వెల్లడిస్తున్న శ్రీను నాయక్.

# ఇష్టానుసారం టిఫిన్ మొబైల్ సెంటర్లు

### -ప్రమాదకరంగా ప్రధాన రహదారి -ప్రమాదాలు జరిగిన పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు
### -రోడ్డుపైనే బడా హోటళ్ల టిఫిన్ సెంటర్లు-చోద్యం చూస్తున్న ట్రాఫిక్ యంత్రాంగం

**కొత్తూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక కేంద్రంలోని వై జంక్షన్ వద్ద గల స్టార్ గ్రాండ్ బావర్చి హోటల్ ముందు ఏకంగా రోడ్డుపైనే మొబైల్ టిఫిన్ సెంటర్ ఏర్పాటు, రోడ్లను సైతం కబ్జా చేసి వాహనందారులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్నారు. రోడ్డుకు దగ్గరగా టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఏకంగా రోడ్డుపైనే వెహికల్ పార్కింగ్ చేసి భోజనానికి వెళ్తున్నారు. రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఈసమస్యను పరిష్కరించడానికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని శాశ్వత నిర్మాణాలను తొలగించారు. కొన్నాళ్లు ఆగిన హోటల్ నిర్వాహకులు మళ్లి అదే స్థానంలో మొబైల్ క్యాంటిన్ వాహనాలను ఏర్పాటు చేయడంతో పరిస్థితి మళ్లి మొదటికి వచ్చింది. ట్రాఫిక్ యంత్రాంగం ఈ ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేస్తున్నట్లుగా కనిపించడం లేదు. దీంతో ట్రాఫిక్ పోలీస్ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. మినీ ఇండియాగా పేరొందిన కొత్తూర్ పారిశ్రామిక ప్రాంతంలో జనసం చారం ఎక్కువగా ఉంటుంది. ఉదయం ఉద్యోగాలకు వెళ్లేవాళ్లు, కళాశాలలకు, స్కూల్‌కు వెళ్లేవారు హైవే నుండి సర్వీస్ రోడ్డులో వెళ్లేందుకు రహదారిని టిఫిన్ మొబైల్ సెంటర్‌తో అక్రమించారు. పూర్తిగా దారి లేకపోవడంతో అనేక ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ట్రాఫిక్ పోలీస్ దారినపోయే ద్విచక్ర వాహ నాలను తరచు ఫోటో తీసి చలాన్ వేయడం తప్ప ఇలాంటి పెద్ద పెద్ద సమస్యలు వారికి కనపడట్లేదా అని ప్రశ్నిస్తు న్నారు. ట్రాఫిక్ పోలీసులు సత్వరమే స్పందించి స మస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డు పక్కన మొబైల్ టిఫిన్ సెంటర్



రోడ్డు పక్కన వాహనాలు

## దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రం



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి, షాబాద్ జడ్పీటీసీ సతీమణి

**షాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి, నవాబుపేట్ జడ్పీటీసీ కాలె జయమ్మ, షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి సతీమణి పట్నం సాన్వీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం షాబాద్‌లో ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈసందర్భంగా వాఉ మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ 3వసారి సీఎం కావాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ జడల లక్ష్మి, సర్పంచులు బోరాంచ రమ్యకృష్ణ రాంచంద్రారెడ్డి, మంగమ్మ, కేతన, దర్శన్, జంగయ్య, నాయకులు జడల రాజేందర్‌గౌడ్, ఇమ్రాన్, సత్యనారాయణ, ముఖ్రంఖాన్, సంజీవ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే

**-మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్**



సింగపురంలో మున్సిపల్, మండల నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్

**శంకర్‌పల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ చీకటి రోజులేనని మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగపురంలో మున్సిపల్, మండల నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రాంతం ఎలా ఉండేదో, ఇప్పుడు ఎంత అభివృద్ధి చెందిందో ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, కౌన్సిలర్లు చంద్రమౌళి, సంతోష్ రాథోడ్, గోపాల్, శ్వేతా పాండురంగారెడ్డి, మాజీ జడ్పీటిసి విఠలయ్య, మాజీ సర్పంచ్ లచ్చయ్య, మాజీ ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మహమూద్, వార్డు అధ్యక్షుడు పాండు, నాయకులు రఘునందన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, మణికంఠ, రమేష్, జనార్ధన్, మాణిక్‌రెడ్డి, రాంరెడ్డి, రవీందర్, బొద్దు అయ్యప్పరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీల ఎన్నిక



నూతనంగ ఎన్నుకున్న కమిటీ సభ్యులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 21,(ప్రభాతవార్త):**
ఉమ్మడి కొందుర్గు మండల టూ విల్లర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కమిటిని మంగళవారం ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆద్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కొందుర్గు మండల అధ్యక్షుడిగా విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యదర్శిగా మల్లెష్, కోశాధికారిగా మొగులయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడిగా నరేష్, కార్యదర్శిగా శేఖర్‌గౌడ్, కోశాధికారిగా హాఫీజ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌గౌడ్, భాస్కర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కురిమిద్ద సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి



**యాచారం నవంబరు21,ప్రభాతవార్త :**
యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామానికి చెందిన సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై పార్టీలోకి స్వచ్ఛందంగా వస్తున్నారని సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్‌లోకి రావడంతో పార్టీ మరింత బలం చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న,మండల నాయకులు తదితరులు ఉన్నారు.



చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య సమక్ష్యంలో గోల్లపల్లి గ్రామానికి చేందిన విఘ్నేష్‌గౌడ్ బిఆర్ఎస్ పార్టీ జెండా కప్పుకుని పార్టీలో చేరారు. జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి,ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ రమణారెడ్డిల అద్వర్యంలో పెద్ద ఎత్తున 50 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు.(చేవెళ్ల ప్రభాతవార్త)

# సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్**

**షాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త :**
సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగర్‌గూడ, తాళ్లపల్లి, లక్ష్మారావుగూడ, వెంకమ్మగూడ, తిమ్మారెడ్డిగూడ, ఏట్లఎర్రవల్లి, మక్తగూడ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, బొబ్బిలిగామ, ఊబగుంట, కొమరబండ, కేశవగూడ గ్రామాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ధర్మం వైపు నిలుస్తుందని ప్రజలు గమనించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగుచెందుతున్నారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఎవరు ఎన్ని జిమ్మికులు చేసిన రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. అవినీతి పాలన అంతం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటిలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృతజ్ఞతగా సోనియమ్మకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి కానుకగా ఇద్దామన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్

భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానన్నారు. చేవెళ్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్దికి పాటుపడుతానన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు పీసరి అనితారెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, పోన్న జయమ్మ వెంకట్‌రెడ్డి, ఆశోక్, మల్లేష్, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశ్వక్‌అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవ్‌రామ్, నాయకులు తమ్మలి రవీందర్, పీసరి వెంకట్‌రెడ్డి, పెంటారెడ్డి, రాహుల్‌గుప్తా, యాదయ్య, చెన్నయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి

**-చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ రత్నం**



ప్రచారం నిర్వహిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ రత్నం

**షాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త :**
ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ, నరెడ్లగూడ, అస్పల్లిగూడ, ఎల్గొండగూడ, మీరాపూర్, చర్లగూడ, మరియాపూర్, అంతారం, కేసారం, కక్కులూర్, సర్దార్‌నగర్, కుర్వగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణలో నియంతపాలనను ఇంటికి సాగనంపుదామని, బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన బీజేపీని గెలిపించాలన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే బీసిని సీఎంను చేస్తామన్నాడు. ఎస్సీలకు కులాల వర్గీకరణ చేస్తామని, అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ ఇచ్చారన్నారు. మహిళా బ్యాంక్ అకౌంట్లు, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహం అందిస్తున్నారన్నారు. రైతులకు రైతు సమ్మాన్ నిధి, రైతుబీమా, సంవత్సరానికి రూ.12వేలు, కిసాన్‌కార్డులు, స్వల్ప వడ్డీ లోన్లు, మద్దతు ధరల పెంపు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు, ఆన్‌లైన్ మార్కెట్లు, వ్యవసాయ సంస్కరణలు, సాయిల్ టెస్టింగ్, ఉద్యోగులకు రెగ్యులర్‌గా పీఆర్సీ, డీఏ,ఎల్టీసీ, అలవెన్స్ ఇస్తున్నారన్నారు. విద్యార్థులకు నూతన విద్యా విదానం, ఐఐటీ, ఏఐఐఎంఎస్ సీట్లు పెంటారన్నారు. వ్యాపారస్తులకు సుదృఢ 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. జీఎస్టీ,వోకల్ ఫర్ లోకల్, జిల్లా కో వస్తూత్పత్తి, సెజ్, మేకిన్ ఇండియా, సామాన్యునికి ఆమ్ ఆద్మీ భీమా యోజన, అన్నపూర్ణ యోజన ఫ్రీ రేషన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మోడీ ప్రభుత్వమేనన్నారు. దైవభక్తులకు రామమందిరం, దేశభక్తులకు ఆర్టికల్ 370, సీఏఏ, ఎన్ఆర్సీ, దేశ రక్షణకు సర్జికల్ స్ట్రైక్స్, రఫేల్, అగ్ని, ఎస్ 400, కరోనాకి వ్యాక్సిన్ అని రోగాలకు ఉచిత చికిత్స, ఆయుష్మాన్ భరత్ ఇలాంటి అందించిన ఘనత మోదీ సర్కార్‌కే దక్కిందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు కిరణ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేవైఎం మండల అధ్యక్షులు మహేష్, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, మహేందర్, గోపాల్, మహేష్, క్యామ నారాయణ, జైపాల్‌రెడ్డి, గురుస్వామి ఆయా గ్రామాల శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ కమిటీల సభ్యులు తదితరులు ఉన్నారు.

# తండోపతండాలుగా జనం స్వాగతం

**-రాష్ట్ర రాజధానికి దీటుగా చేవెళ్లను అభివృద్ధి చేస్తా**

**-చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య పిలుపు**

**చేవెళ్ళ, నవంబర్ 21, ప్రభాతవార్త**
చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్ది కాలే యాదయ్య ఏ గ్రామానికి వెళ్ళిన తండోపతండాలు జనం స్వాగతం పలుకుతున్నారు.స్వచ్ఛందగా జనాలు ఆయనకు స్వాగతం పలుకుతూ తమ ఓటు మీకే అంటూ ప్రమాణం చేస్తున్న సంఘటనలు మంగళవారం జరిగింది. చేవెళ్ళ మండలం గోల్లపల్లి, ధర్మసాగర్, ఖానాపూర్, రేగడిఘణాపూర్, దేవరంపల్లి, నాంచేరి, కిష్టిపూర్, ఇబ్రహింపల్లి గ్రామాలల్లో ప్రచారానికి వెల్లిన బిఆర్ఎస్ అభ్యర్ది కాలే యాదయ్యకు జనంనీరాజనం పలుకుతూ మంగళహరతులతో అడపడుచులు స్వాగతం పలుకారు.మండలంలోని ఏ గ్రామానికి వెల్లిన బిఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పలుకుతున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల అభ్యర్ది కాలే యాదయ్య మాట్లాడుతూ కాంగ్రేస్ పాలనలో ఎం జరిగింతో ప్రతి ఒక్కరికి తెలుసని, కోట్లాటలతోనే సరిపోతుందని, ఇంకా అభివృద్ధి చేసేందుకు టైం ఎక్కడ ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి మరోసారి గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గంను రాష్ట్రరాజదానికి దీటుగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కాంగ్రేస్ మోస పూరిత మాటలునమ్మకూడదని, ప్రజల సంక్షేమాన్ని కోరుకునే బిఆర్ఎస్‌కు ప్రజలు అండగా ఉండాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ చేపట్టిన అభివృద్దిని చూసి ఓటు వేయాలన్నారు. పేద



దేవరంపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని మహిళలను కోరుతున్న చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్ది కాలే యాదయ్య

ప్రజలకు ఎంతో మెలు చేసే తెలంగాణ ప్రభుత్వంను గెలిపించుకునే బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ,వైస్ ఎంపిపి శివప్రసాద్, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, విజయభాస్కర్‌రెడ్డి,ఖానాపూర్ ఎంపిటిసి వాసవి నారాయణ, సర్పంచులు జాంగీర్, నరహరిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జంగారెడ్డి,మాణిక్యరెడ్డి, సురేందర్,బీమయ్య, వెంకటేశంగుప్తా, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు క్రిష్ణారెడ్డి,కావడి తిరుపతిరెడ్డి, జూకన్నగారి జైపాల్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, రాంరెడ్డి, ఎంఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, బ్యాగరి నర్సింలు, మంగళి యాదగిరి, దండు సత్యనారాయణ, గుత్తి మల్లేష్, ఒగ్గు హరిష్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన కాలే యాదయ్య

**-ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి**



చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన భీంభరత్‌ను గెలిపించాలని దేవునిఎర్రవల్లి గ్రామంలో ప్రచారంలో ప్రచారం చేస్తున్న ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి

**చేవెళ్ళ, నవంబర్ 21, ప్రభాతవార్త**
చేవెళ్ల నియోజకవర్గం ప్రజల మాన ప్రాణాలను ఆత్మగౌరవంను తాకట్టు పెట్టి వందల కోట్లు కూడ గట్టిన కాలే యాదయ్యకు ఓట్లు అడిగే నైతిక హక్కులేదని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండలం అలూరు,ఎంకన్నగూడ, దేవునిఎర్రవల్లి గ్రామాలల్లో గ్రామాలల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ టికెట్‌పై గెలిచి గత పది సంవత్సరాలుగా పార్టీల రంగులు మార్చి మభ్యపెట్టి అధికారంలో ఉండి అక్రమంగా అస్తులను సంపాదించిన సంగతి ప్రతి ఒక్కరికి తెలుసున్నారు. అధికారంలో ఉండి చేవెళ్లను అభివృద్ధి చేశావా?లేక కుటుంబంను అభివృద్ధి చేసుకుని చేసిన తప్పులను కప్పిపుచ్చుకుని మరో సారి అధికారంలోకి రావాలని చూస్తున్న యాదయ్యకు గుణపాఠం చేప్పాలన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రేస్ అభ్యర్థి పామోన భీంభరత్‌కు ప్రజలు బ్రహ్మరథం పలుకుతున్నారన్నారు. గతంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందించిందన్నారు.కాంగ్రేస్ పార్టీపై బిఆర్ఎస్, బిజెపి నాయకులు బురద జల్లుతున్నారన్నారు. ఎవరి హయంలో అభివృద్ధి జరుగిందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బారీమెజార్టీతో కాంగ్రేస్ పార్టీ విజయం సాధింస్తుందన్నారు. మహిళలు బిఆర్ఎస్ ప్రభుత్వంను ఇంటికి పంపించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్ది పామెన బీంభరత్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మహిళ కాంగ్రేస్ నాయకురాలు దేవర సమతవెంకట్‌రెడ్డి, చేవెళ్ల మండల కాంగ్రేస్ పార్టీ మహిళ నాయకురాలు గోనే సరితాప్రతాప్‌రెడ్డి,బండారి శైలజ ఆగిరెడ్డి,సీనియర్ నాయులు ఆగిరెడ్డి, కాసుల రమేష్, జూకన్న గారి శ్రీకాంత్‌రెడ్డి,ఎర్ర మల్లేష్, మల్లేష్ యాదవ్,పడాల ప్రభాకర్, పడాల రాములు, చన్‌వల్లి జంగారెడ్డి,గుడిపల్లి శ్రీరాంరెడ్డి,బండారి వెంకట్‌రెడ్డి,గుండాల రాములు,తలారి వెంకటేష్, యాలాల మహేశ్వర్‌రెడ్డి,బండారి శ్రీకాంత్‌రెడ్డి,సాలే శ్రీకాంత్,బూరాన్ సురేష్,చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-ఎన్నికల ప్రచారంలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**

**కందుకూరు, నవంబర్ 21, ప్రభాతవార్త:**
విభజన హమీలను అమలు చేయడంలో బిజెపి సర్కార్ తెలంగాణ ప్రజల అకాంక్షలను అమలు పర్చడంలో బిఆర్ఎస్ సర్కార్‌లు విఫలమైనాయని కాంగ్రేస్ పార్టీకి అధికారం ఇస్తే తెలంగాణ ప్రజల ఆశయాలను ఆకాంక్షలను అమలు చేసి అనాటి ఇందిరమ్మ పాలనను ప్రజలు అందిస్తామని మహేశ్వరం అసెంబ్లీ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మాదాపురం, కొలన్‌గూడ, తుర్కగూడ, కటికపల్లి, గూడూరు, బండమీది గూడూరు, అన్నోజిగూడ, సార్లరావులపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతు.. బాజపా, బిఆర్ఎస్ పార్టీలు తోడుదొంలన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల వారి ఎజెండాను అమలు పరుస్తు ప్రజల అశయాలను తుంగలో తొక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రేస్ ప్రభుత్వమని ప్రజల అకాంక్షలను గుర్తించి ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన కాంగ్రేస్ పార్టీ ప్రజల అశలను అకాంక్షలను నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు వైస్ ఎంపిపి జి శమంతప్రబాకర్‌రెడ్డి, మాజీ జెడ్పి ఫ్లోర్‌లీడర్ ఎన్నికల ప్రచారం కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, పిఎసిఎస్ మాజీ చేర్మెన్ కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్రిష్ణానాయక్, అందుగుల సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, క్రిష్ణరాంభూపాల్‌రెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, జగదీష్‌బాబు, ప్రభాకర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, పరమేష్, తోపాటు అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

## కాంగ్రెస్‌లోకి పలువురు నాయకులు



**బషీరాబాద్ నవంబరు21,ప్రభాతవార్త :**
మనసున్న మహారాజు మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు చేతుల మీద పలువరు నాయకులు కాంగ్రెస్ కండావలు కప్పుకున్నారు.బషీరాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఎంపిటిసి రేఖ,పవన్ ఠాకూర్ ,మాజీ వార్డు మెంబర్ శోభ,రాము నాయక్,మంతన్ గౌడ్ తండా ఉప సర్పంచ్ దన్‌సింగ్, కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం కొనసాగిస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ మహారాజులు ఉన్నంతకాలం తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తుందని అన్నారు.

## అయ్యప్ప మహాపడి పూజలో వజ్రేశ్ యాదవ్



అవుశాపూర్ పీపీఆర్ గార్డెన్‌లో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజోత్సవ వేడుకల్లో పాల్గొని పూజ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లోని పీపీఆర్ గార్డెన్‌లో మంగళవారం శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అయ్యప్ప స్వామి మహాపడి పూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ పాల్గొని పూజలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి వెంబడి పూజ నిర్వహకులు పన్నాల ప్రతాప్ రెడ్డి, నాయకులు కవాడీ మాధవారెడ్డి, కె. సందీప్‌రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ సల్మాన్‌ఖాన్, కవాడీ వామన్‌రెడ్డి, మేడబోయిన జంగయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో అన్నదానం



శామీర్‌పేటలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరుగగా పాల్గొన్న భక్తజనం దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 21, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. మంగళవారం శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమాన్ని అల్వాల్ ప్రాంతానికి చెందిన వారు అర్జున్‌రావు, సంతోష్, ఆర్యన్ రావు, సలీల, కరుణ, అనన్యరావులు ఆలయంలో పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల వారితో పాటు రాజీవ్‌రహదారిన వెళ్లె వాహనదారులు, భక్తులు కూడ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది కన్న వయో వృద్ధులు మిన్న

**- పోలీస్ పోలింగ్ 30శాతమే..!**


**- ఓటు హక్కు వినియోగించుకున్న 364మంది పోలీసులు**

**- పోలీస్ పోలింగ్ శాతం తగ్గడంతో మరో అవకాశం**



ఓటు హక్కును వినియోగించుకుంటున్న 80ఏండ్ల వృద్ధుడు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త:**
పోలీస్ సిబ్బంది కన్న వయో వృద్ధుల పోలింగ్ శాతమే ఎక్కువ .ఓటు హక్కు అనేది వజ్రాయుదంలాంటిది. ఓటు వినియోగంలో విద్యావంతులు ముందుండాలి. తెలియని వారికి ఓటు విలువను వివరించాలి. కాని దీనికి బిన్నంగా ఉంది విద్యావంతుల (పోలీసు సిబ్బంది) తీరు. పోలీస్ సిబ్బంది పోలింగ్ 30శాతమే కావడంతో వారికి మరో అవకాశం ఇచ్చారు ఎన్నికల అధికారులు. పోలింగ్ విదుల్లో ఉండే పోలీసు సిబ్బందికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మొత్తం 1214మందికి గాను 364 మంది పోలిసు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో విద్యావంతులైన పోలీసులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో వెనకపడటం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పోలీసుల పోలింగ్ శాతం తగ్గడంతో ఓటును వినియోగించుకోని మిగితా పోలీసు సిబ్బందికి నేడు ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలంలో ఉదయం 9:00గంటల నుండి మధ్యాహ్నం 5:00గంటల వరకు మరో అవకాశం ఉందని ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు.అదేవిదంగా నియోజకవర్గంలో 80ఏండ్లకు పైబడిన వయో వృద్ధులకు తమ ఇంటి వద్దే ఓటు వినియోగించుకే అవకాశం ఉండడంతో దరఖాస్తు చేసుకున్న అర్హులైన 52 మందికి వయో వృద్ధులకు గాను 45 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు.పోలింగ్ విదుల్లో ఉండే వివిధ శాఖల అధికారులు నేడు ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని శేరిగూడ గ్రామ పరిధిలో ఉన్న శ్రీఇందూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం 9:00గంటల నుండి మధ్యాహ్నం 5:00గంటల సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కు వినియోగంలో విద్యావంతులు ముందుండాలని సూచించారు.



ఓటు హక్కును వినియోగించుకుంటున్న పోలీసు సిబ్బంది

# జూట మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు



మొరంగపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు గొర్రె పిల్లను బహుకరించిన పార్టీ కార్యకర్తలు

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్**

**కోట్‌పల్లి, నవంబరు 21, ప్రభాతవార్త;** అధికార దాహంతో జూట మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు అని కంటిముందు కనిపిస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు అనంద్ అన్నారు. మంగళవారం మోమిన్‌పేట్ మండల మొరంగపల్లి, దుర్గంచెర్వు, చంద్రాయన్‌పల్లి, కాస్లాబాద్, గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా అయన పర్యాటించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో ఉందని వాళ్ల మాటలను నమ్మొద్దు అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగనే అత్తలకు మాదిరిగానే కోడళ్ళకు కుడా సౌభాగ్యలక్ష్మి పథకంతో ప్రతి నెల రూ.3 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి దశలో సంక్షేమాన్ని అందిస్తూ తెలంగాణ దశను మార్చిన కేసీఆర్ పాల నలోనే మనకు ఇంకా మేలు జరుగుతుందన్నారు. గ్రామాలు పల్లెలు నేడు ఎంతో పచ్చని పల్లెలుగా కళకళలాడే విధంగా రూపకల్పన చేసిన మన ముఖ్య మంత్రి కేసీఆర్ అన్నారు. పట్నంలో ఉండే లీడర్ కావాలా..మీ అందరి మధ్య ఉండే ఎమ్మెల్యే కావాలా... అలోచన చేసి మరోసారి ఓటు వేయాలన్నారు. మోస పోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్ళీ పాత రోజులు వస్తాయని ప్రజలు గమానించాలన్నారు. మొదటగా ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీ గెలిపించాలని ఓటర్లు కోరారు, అనంతరం మొరంగపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తలు పెద్ద గజామాలతో సత్కరించి గొర్రె పిల్లలను బహుకరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# మోమిన్‌పేట్ మండలాన్ని కబ్జాల మయం చేశారు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**-కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**

**వికారాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:** గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు బతుకుదెరువు నిమిత్తం భూములను పంపిణీ చేస్తే..నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం భయబ్రాంతులకు గురి చేసి లాక్కున్నదని కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ మండిపడ్డారు. మంగళవారం మోమిన్‌పేట్ మండలంలోని బాల్‌రెడ్డిగూడెం, చీమల్‌దరి, దేవరంపల్లి, ఎన్కతల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాద్‌కుమార్ రాకను పురస్కరించుకుని గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఎన్కతల, టేకులపల్లి పరిసర గ్రామాల పరిధిలోని వందల ఎకరాల అసైన్డ్ భూములను అప్పనంగా నిరుపేద రైతుల నుంచి లాక్కొని ఎక్కువ ధరలకు కంపెనీలకు అమ్ముకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు వందల ఎకరాల భూములు కబ్జా చేశారని ఆరోపించారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే లాక్కున్న భూములను తిరిగి ఇప్పించి, అసైన్డ్ భూ యజమానులకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల సంక్షేమ ఫలాలను అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరోత్తంరెడ్డి మాట్లాడుతూ.. చీమల్‌దరి నా స్వంత గ్రామమైనప్పటికీ ఓటు వేసేందుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనని, నిజాయితీగా చేతి గుర్తుకు ఓటు వేసి ప్రసాద్‌కుమార్‌ను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భుజంగ్‌రెడ్డి, రగుపతిరెడ్డి, నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు



అయ్యవాగూడలో నాయకులు, కార్యకర్తలతో మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం నవంబరు21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. పల్లె పల్లెకు రంగన్న కార్యక్రమంలో భాగంగా యాచారం మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని మల్‌రెడ్డి రంగారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అయ్యవారిగూడెం నుండి నజీక్ సింగారం వరకు మిగిలిన 300మీటర్ల రోడ్డు వెంటనే చేయిస్తానని, దానితో నందివనపర్తి నుండి సింగారం వరకు పాత రోడ్డు మరమ్మతు చేయించి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తానని, ఊర్లో మిగిలిన రోడ్లు డ్రైనేజీలు చేయిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియాగాంధీ తుక్కుగూడ సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను 90రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించాలంటే ఆది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మనోహర్‌రెడ్డికి మద్దతు ఇవ్వండి



**బషీరాబాద్ నవంబరు21, ప్రభాతవార్త :** తాండూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు మహారాజ్ తనయుడు రోహిత్ మహారాజ్ అన్నారు. తన సతిమణి నవ్య శ్రీతో కలిసి మంగళవారం బషీరాబాద్ మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ, హస్తం గుర్తుకు ఓటు వేసి మనోహర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రేఖ ఠాకూర్, వార్డు సభ్యుడు సిద్ధార్థ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

### అనుమతులు లేకుండా తీసుకెళుతున్న స్ట్రీట్ పోల్ వాహనం సీజ్



స్ట్రీట్ పోల్ తీసుకెళుతున్న వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు

**పెద్దేముల్, నవంబరు 21, ప్రబాతవార్త:** అనుమతులు లేకుండా స్ట్రీట్ పోల్ తీసుకెళుతున్న వాహనాన్ని సీజ్ చేసిన సంఘటన పెద్దేముల్ మండలంలోని బుద్దారంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రం నుంచి తాండూరుకు అనుమతులు లేకుండా స్ట్రీట్ పోల్ తీసుకెళుతున్నారని సీ యాప్‌లో పిర్యాదు రావడంతో మండలంలోని బుద్దారం గ్రామ సమీపంలో ఫ్లయింగ్ స్కాడ్ అధికారులు వాహనాన్ని సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఎవ్వైన తరలిస్తే సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు.

### సొసైటీ చైర్మన్ రాంరెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరిక

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతుసేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఇటీవల ఆయన అధికార బీఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసిన విషయం విధితమే. గతంలో ఆయన ఘట్‌కేసర్ మాజీ జడ్పీటీసీగా, సర్పంచ్‌గా సేవలు అందించారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం ఘట్‌కేసర్ లో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ రోడ్‌షో ఆయన సొంతగూటికి చేరారు. మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ సమక్షంలో రాంరెడ్డి కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా రాంరెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలతో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సగ్గు అనిత, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్కూరి మచ్చే ందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రైలు ఢీకొని వ్యక్తి మృతి

**నందిగామ నవంబరు21, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం బీహారు రాష్ట్రానికి చెందిన ఇబ్రహీం (26) అనే వ్యక్తి గుర్తు తెలియని రైలు ఢీకొని మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. నందిగామ తహసీల్దారు కార్యాలయం భవనం వెనక భాగంలోని రైల్వే ట్రాక్‌పై ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఈ సంఘటనపై తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ మాస్టర్ వినిత్ ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ రైల్వే కానిస్టేబుల్ కేసు నమోదు చేసుకొని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ ఝలక్ ..!

- యాలాల మండలం నుండి ప్రారంభమైన వలసలు
- ముదిరాజ్ యువనాయకులు నరేష్ ఆధ్వర్యంలో 300మంది కాంగ్రెస్‌లో చేరిక
- ఎమ్మెల్యే నియంతృత్వ పోకడలు నచ్చక కాంగ్రెస్‌వైపు పరుగు .!
- కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న మనోహర్‌రెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన బండమీదిపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు

**తాండూరు, నవంబరు 21, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరులో బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ జలక్ తగిలింది. యాలాల మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే తాండూరు నియోజకవర్గంలోని పెద్దెముల్, తాండూరు, బషీరాబాద్ మండలాల నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. మంగళవారం యాలాల మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన సుమారు 300మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ముదిరాజ్ యువనాయకులు నరేష్ ముదిరాజ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి కాంగ్రెస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అయితే, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నియంతృత్వ పోకడలు నచ్చక కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్బంగా నరేష్ మాట్లాడుతూ.. తాండూరుకు పట్టిన శని వదిలించేందుకు యువకులు కంకణ బద్దులు కావాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని తెలిపారు. నిజాయితీ పరుడైన మనోహర్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. అనంతరం మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత తాండూరులో ప్రశాంత వాతావరణం నెలకొలుపుతానని హామి ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి తగిన బుద్ధి చెప్పాలన్నా రు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత, రాంగోపాల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బంగారు భవిషత్తు : బుయ్యని మనోహర్‌రెడ్డి**

**పెద్దేముల్ :** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీని గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు బంగారు భవిషత్తు లభిస్తుందని డీసీసీబి చైర్మెన్, తాడూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పెద్దేముల్ మండలంలోని ఇందూరు, కందనెల్లితాండా, బుద్దారం, మదనంతాపూర్ మారెపల్లి, మంబాపూర్ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, డీసీసిబి మాజీ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి, మైనార్టీ సెల్ కన్వీనర్ యండి.రియాజ్, జిల్లా కాంగ్రెస్ మహీళా అధ్యక్షురాలు శోభారాణి, జిల్లా ఉపాధ్యాక్షులు ఎల్లారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, పెద్దేముల్ సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి, మండల బీసి సెల్ అధ్యక్షులు బుద్దారం వెంకటయ్య, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి, రాధక్రిష్ణరెడ్డి, ఉప్పరి మల్లేశం, ఆనందచారీ, డివై నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ అధికారం మనదే : ఎంపి రంజిత్‌రెడ్డి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్నా ఎంపీ రంజీత్‌రెడ్డి

**బంట్వారం, నవంబరు 21 (ప్రభాతవార్త);** ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నిన రాష్ట్రంలో తిరిగి మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమేనని ఎమ్మెల్యే ఆనంద్ తప్పక గెలుస్తాడని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని ఆ అభివృద్ధి అంతా మన కళ్ళముందే కనిపిస్తుందని చెప్పుకొచ్చారు. ఏ గ్రామానికి వెళ్లిన ఎక్కడ చూసినా గత పదియేండ్లలలో చేసిన పన ులే కనిపిస్తున్నాయి తప్ప, 50 ఏళ్ల నుండి ఉన్న ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. పతి కార్యకర్త ఎలాంటి నిరుత్సానికి గురికాకుండా ఎన్నికల్లో సైనికుడిగా పని చేయాలని ఆయన సూచించారు. బ్యాలెట్ బాక్స్‌లో నెంబర్ వన్ స్థానంలో మనదైన ఎమ్మెల్యే పేరు నమోదు అయిందని ప్రతి కార్యకర్త గ్రామాల్లో ప్రచారం చేసే ముందు నెంబర్ వన్‌లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలని చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గంచెర్వు మల్లేశం, ఎంపిటిసిల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నర్సింలు, నాయకులు కే.మహిపాల్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి శరణరెడ్డి, జిన్నారం నాగరాజ్, చందు సింగ్, మబ్బు రాజు తదితరులు పాల్గొన్నారు,

# ఎస్సార్ పెట్రోల్ పంపులో మోసం !

- -లీటరు పెట్రోల్‌కు 940 ఎంఎల్ పెట్రోల్ !!
- -మాముళ్ళ మత్తులో సంబంధిత అధికారులు
- -ఆందోళన వ్యక్తం చేస్తున్న వినియోగదారులు



కందనెల్లి పెట్రోల్ పంపు వద్ద ఆందోళన చేస్తున్న వినియోగదారులు



500 ఎంఎల్‌కు 470 ఎంఎల్ చూపిస్తున్న దృశ్యం

**పెద్దేముల్, నవంబరు 21, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని కందనెల్లి ఎస్సార్ పెట్రోల్ పంపులో మోసానికి పాల్పడుతున్నారు. ఒక లీటరు పెట్రోల్‌కు 940 ఎంఎల్ రావడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మంగళవారం కందనెల్లి గ్రామానికి చెందిన ఏ,రమేష్, నితిన్ కుమార్, నవీన్, స్వరాజ్, సురేష్, క్రిష్ణారెడ్డి, పరశురామ్, అంజి, సంపత్ తదితరులు ఎప్పటి మాదిరిగానే పెట్రోల్ వెయించుకోవడానికి ఎస్సార్ పంపులో లీటరు పెట్రోల్ వెయించుకోగా అనుమానం రావడంతో కొలిచి చూడగా 60 ఎంఎల్ తక్కువగా రావడంతో కంగుతిన్నారు. దీంతో వినియోగదారులు పెట్రోల్ పంపు వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లీటరు పెట్రోల్‌కు 940 ఎంఎల్ పెట్రోల్ వస్తే తమ పరిస్తితి ఎందని, తాము ఎంత నష్ట పోతున్నామోనని ఆందోళన వ్యక్తంచేశారు. తమ లాంటి వినియోగదారులు ఎస్సార్ పెట్రోల్ పంపు ద్వారా ఎంతో నష్టపోతున్నారోనని ఆవేదన వ్యక్తంచేశారు. ఎప్పటికప్పుడు పెట్రోల్ పంపులను తనిఖీ చేసే అధికారులు మాముళ్ళ మత్తులో మగ్గుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పెట్రోల్ పంపులో దగా, మోసానికి పాల్పడుతున్న యాజమాన్యంపై సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని విన్నవించారు. ఎస్సార్ పెట్రోల్ పంపులో జరుగుతున్న అవకతవకలపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని వినియోగదారులు హెచ్చరించారు.

# అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- -రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి
- -మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



కలెక్టరేట్‌లో బ్యాలెట్ యూనిట్స్ ర్యాండమైజేషన్ చేసి రాజకీయ ప్రతినిధులతో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 21, ప్రభాతవార్త** అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్, ఈవిఎంలు, బ్యాలెట్ యూనిట్లపై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహణ కల్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియతో కలిసి వారి సమక్షంలో ర్యాండమైజేషన్ పూర్తి చేశామన్నారు. జిల్లా ఎన్నికల అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ గౌతమ్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధుల, ప్రజాప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామని అన్నారు. అదే విధంగ జిల్లాకు కేటాయించిన అదనపు బ్యాలెట్ యూనిట్ల పరిశీలన సైతం పూర్తి అయినట్లు తెలిపారు. జిల్లాలోని మల్కాజ్‌గిరి, ఉప్పల్, శాసనసభ నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అవసం కాగా అందులో మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 1,096, కంట్రోల్ యూనిట్లు 23చొప్పున, ఉప్పల్ నియోజకవర్గంకు బ్యాలెట్ యూనిట్లు 1,060, అలాగే కంట్రోల్ యూనిట్లు 15 కేటాయించి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. కలెక్టరేట్‌లో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పరిశీలించిన అధికారులు రాజకీయ పార్టీల నాయకులు అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లును జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన అదనపు బ్యాలెట్ యూనిట్లను, వివి ప్యాట్లను జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలించి అక్కడే ఉన్న సిబ్బందికి తగు సూచనలకు అన్ని వివరాలను స్పష్టంగ తెలియజేశారు.

### బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం : ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి



రాంపూర్ గ్రామంలో ఇంటింటి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి

**కోట్‌పల్లి, నవంబరు 21, ప్రభాతవార్త;** వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎన్నికల ప్రచారంలో భాగంగా కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఇంటింటికి వెళ్ళి బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత ఒక బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గత పాలన గురించి ప్రజలు గమనించి వికారాబాద్ నియోజక వర్గంలో మొదటగా ఉన్న గుర్తు కార గుర్తుకు ఓటు వేసి అనంద్ అన్నను భారీ మోజార్టీతో గెలిపించాలని ఓటర్లు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పల్లెలు, పట్టణాలు అభివృద్ధి

**- రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా**



రాంపూర్ గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన గ్యారెంటీల గురించి ప్రజలకు వివరిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా,

**కోట్‌పల్లి, నవంబరు 21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని బీఆర్ఎస్ పార్టీకి నమ్మి ఓటు వేయవద్దు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుంచి వికారాబాద్ నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే తప్పా కొత్తగా చేసింది ఏమిలేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రసాద్‌కుమార్ భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మాధవ్, బందయ్య, శశికుమార్, లవకుమార్, ఖదీర్, పరీద్, మాజీ ఉప సర్పంచు హన్మంతురెడ్డి, సుభాన్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు,

### కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మొగులయ్య



మొగులయ్య, ప్రభులను కండువ కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నా గడ్డం ప్రసాద్ కుమార్

**బంట్వారం, నవంబరు 21, (ప్రభాతవార్త)** మండల పరిధిలోని తొరుమామిడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మొగులయ్యతో పాటు మాజీ ఎంపీటీసీ ప్రభులు మంగళవారం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మాజి మంత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యార్థి గడ్డం ప్రసాద్‌కుమార్ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా మొగులయ్య మాట్లాడుతూ.... గ్రామాలు అభివృద్ధి సాదించాలన్న అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పీ వెంకటేషం, సీనియర్ నాయకులు పీ.యాదగిరి, పి. రంగారెడ్డి, వీరేషం, జొనగామ ప్రభాకర్, మున్నాబాయ్, శాఖం రాములు, సిద్దిరాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# సొంత గ్రామ బిడ్డను ఆశీర్వదించండి

**-డాక్టర్ సబితా ఆనంద్**

**ధారూర్ నవంబరు21, ప్రభాతవార్త :** సొంత గ్రామం బిడ్డ అయినా డాక్టరు మెతుకు ఆనంద్‌ను రెండోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి అని వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి డాక్టర్ సబితా ఆనంద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎమ్మెల్యే సొంత గ్రామం కేరెళ్లిలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ఆమె మాట్లాడుతూ....కాంగ్రెస్ మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని మూడోసారి కెసిఆర్‌ను సిఎం చేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి తన భర్త ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, మాజీ ఎంపిపి ఉమా పార్వతి, రాజు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కాంగ్రెస్ సబితా ఆనంద్